

గొర్లవీడులో ఓటు వేయడానికి బారులు తీరిన మహిళలు

# భూపాలపల్లి 65%
# ములుగు 68.2%

- అసెంబ్లీ ఎన్నికల కంటే తగ్గిన ఓటింగ్
- పోలింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థులు
- ఓటేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

జయశంకర్ భూపాలపల్లి/ ములుగు, మే 13 (నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గంలో 65 శాతం, ములుగు నియోజకవర్గంలో 68.2 శాతం ఓటింగ్ నమోదైంది. చిన్న చిన్న ఘటనలు మినహా ఇరు జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు కొంతసేపు వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. పలు గ్రామాల్లో పోల్ చిట్టీలు అందక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల పేర్లను తొలగించడంతో వెనుదిరుగాల్సిన పరిస్థితి ఏర్పడింది. భూపాలపల్లి నియోజకవర్గంలో గత పార్లమెంట్ ఎన్నికల్లో 61.04 శాతం ఓటింగ్ నమోదు కాగా, ఈ సారి 4 శాతం ఓటింగ్ పెరిగింది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో 82.04 శాతం నమోదవడంతో పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం భారీగా తగ్గింది. కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేసినా ఫలితం లేకుండా పోయింది. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా 9 గంటల వరకు కేవలం 9 శాతం మాత్రమే పోలింగ్ అయింది. 11 గంటలకు 26 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 45 శాతం, 3 గంటలకు 58 శాతం, నాలుగు గంటలకు 65 శాతం పోలింగ్ నమోదైంది.

ములుగు నియోజకవర్గంలో 68.2శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ప్రస్తుతం నమోదైన పోలింగ్‌ను చూస్తే అసెంబ్లీ ఎన్నికల కంటే భారీగా తగ్గింది. ఎండకాలం దృష్ట్యా ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపలేదు. అలాగే ఓటరు లిస్టులో పేర్లు గల్లంతు కావడం, పోల్ చిట్టీల పంపిణీలో అధికారులు అలసత్వం వహించడంతో కొందరు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు. ఉదయం 7గంటలకు ప్రారంభమైన ఓటింగ్ 9గంటలకు 10.38శాతం నమోదైంది. 11గంటలకు 29.79శాతం, ఒంటి గంట వరకు 50.66శాతం నమోదైంది.

మధ్యాహ్నం 3గంటలకు 61.23శాతం ఓటింగ్ నమోదైంది. సాయంత్రానికి 68.2శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ పూర్తి కాగానే ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన వాహనాల్లో రూట్ల వారీగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకొని ఈవీఎంలు, సామగ్రిని అప్పగించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ములుగు జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను, ఈవీఎంల తరలింపు ప్రక్రియను దిగ్విజయంగా పూర్తి చేశారు.

### పోలింగ్ సరళి పరిశీలన

వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ భూపాలపల్లి మండలంలో పర్యటించి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు. భూపాలపల్లి, జంగేడు, గొర్లవీడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర గణపురం మండలం చెల్పూరులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై చర్చించారు. మహదేవపూర్ మండలకేంద్రంతో పాటు మల్హర్ మండలం తాడిచర్ల, మల్లారంలో పోలింగ్ సరళిని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆరా తీశారు. గణపురం మండల కేంద్రంతో పాటు బుద్ధారం, కర్కపెల్లి, చిట్యాల మండల కేంద్రంతో పాటు చల్లగరిగ, నవాబుపేట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, మహదేవపూర్ మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ సరళిని రామగుండం సీపీ శ్రీనివాసులు పరిశీలించారు. ములుగు ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ మల్లంపల్లి, జాకారం పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలింగ్‌ను పరిశీలించి పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో కలిసి ములుగులోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

### పోల్ చిట్టీలు అందక ఓటర్ల అవస్థలు

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రం, మహదేవపూర్ మండలంలో ఓటర్లకు పోల్ చిట్టీలు అందక తీవ్ర ఇబ్బందులుపడ్డారు. బీఎల్‌వోలు చిట్టీలను తమ వద్దే ఉంచుకోవడంతో ఓటరు కార్డు, ఆధార్ కార్డులను వెంట తెచ్చుకొని ఓటు వేసేందుకు రాగా ఎన్నికల సిబ్బంది పోల్ చిట్టీ కావాలనడంతో ఆందోళన చెందారు. బీఎల్‌వోల వద్దకు వెళ్లి పోల్ చిట్టీలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించగా కాలనీలో తెలిసిన వారికి ఇచ్చామని, వారి వద్ద తెచ్చుకోవాలని అనడంతో ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసేది ఏమీలేక ఓటరు లిస్ట్‌లో గంటల తరబడి తమ పేర్లు, సిరియల్ నంబర్‌ను వెతుకుతూ అవస్థలు పడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే సమస్య తలెత్తిందని వారు తెలిపారు. కాగా, అసలు విషయానికొస్తే బీఎల్‌వోలు ములుగు జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లోని కాంగ్రెస్ నాయకులకు ఓటర్ల పోల్ చిట్టీలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఆ పార్టీకి ఓటు వేసే వారికే ఇంటింటికీ తిరిగి పోల్ చిట్టీలు ఇచ్చారు. అలసత్వం వహించిన అధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ఓటర్లు కోరారు.

### ఓటేసిన ప్రముఖులు

భూపాలపల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 14వ పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, తేజస్విని గాంధీ కళాశాలలోని 43వ పోలింగ్ బూత్‌లో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, గొర్లవీడులో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, కాటారం మండలకేంద్రంలో జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాటారం మండలం ధన్వాడలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తన స్వగ్రామం గణపురం మండలం బుద్ధారంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంజూర్‌నగర్‌లోని 79వ పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఓటర్లతో కలిసి క్యూలో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు కుందూరుపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ములుగు మండలం జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో మంత్రి సీతక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ ఓటు వేశారు.

### మొరాయించిన ఈవీఎంలు

భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని 175వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించగా అధికారులు మరో ఈవీఎంను సమకూర్చారు. అన్నారంలోని 168వ బూత్‌లోని ఈవీఎం మొరాయించడంతో 10 నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మల్హర్ మండలం తాడిచర్లలోని 248వ బూత్‌లో ఈవీఎం 45 నిమిషాల పాటు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. కాటారం మండలం ఇబ్రహీంపల్లి, శంకరంపల్లి, చిదినెపల్లి గ్రామాల్లో ఈవీఎంలలో సాంకేతిక సమస్య రాగా కొద్దిసేపు పోలింగ్ నిలిచిపోయింది. దానిని సరిచేయడంతో తిరిగి కొనసాగింది. టేకుమట్ల మండలకేంద్రంలోని 102వ బూత్‌లో మాక్ పోలింగ్ ఆలస్యం కావడంతో 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. రాఘవారెడ్డిపేట 173వ బూత్‌లో చివరి దశలో ఈవీఎం పనిచేయకపోవడంతో దానిని సరిచేసి 5 గంటల వరకు పోలింగ్ కొనసాగించారు. ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండలంలోని లక్ష్మీనగరం 37వ పోలింగ్ బూత్‌లో సాయంత్రం 4 గంటల సమయంలో ఈవీఎం మొరాయించడంతో సుమారు గంట పాటు పోలింగ్ నిలిచిపోయింది.



గొర్లవీడులో పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న సుధీర్‌కుమార్

### అనతికాలంలోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

**– బీఆర్ఎస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి సుధీర్‌కుమార్**

ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమైందని వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలు ఇంతవరకు నెరవేర్చకపోవడంతో ఓటర్లు ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని తెలిపారు.

## గుట్టలు దిగి ఓటు వేసిన పెనుగోలు ఓటర్లు

వాజేడు : మండలంలోని ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం పెనుగోలు గుట్టలపై నివసిస్తున్న ప్రజలు మూడు గుట్టలు, మూడు వాగులు దాటి 16 కిలో మీటర్లు కాలినడకన వచ్చి ఓటు వేశారు. జంగాలపల్లి 17వ పోలింగ్ కేంద్రంలో 11 మందికిపైగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిని గుమ్మడిదొడ్డి గ్రామం నుంచి ఆటో ద్వారా పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి ఓటు వేసిన అనంతరం భోజన సదుపాయం కల్పించినట్లు తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ తెలిపారు. పలు గ్రామాల్లో తమకు ఓటు వేసేందుకు డబ్బులు ఇవ్వలేదని మహిళా ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జంగాలపల్లి పోలింగ్ కేంద్రం సమీపంలో ఇద్దరు మహిళలు అక్కడ నాయకులను తమకు డబ్బులు ఇవ్వాలని కనీసం రూ.100 అయినా ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేయడం విస్మయానికి గురిచేసింది.



వాజేడు : ఓటు హక్కును వినియోగించుకున్న పెనుగోలు గ్రామస్తులు



భూపాలపల్లిలోని ఓటు హక్కును వినియోగించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మహదేవపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పుట్ట మధు



భూపాలపల్లిలో ఓటేసిన ఎమ్మెల్సీ సిరికొండ



కాటారంలో ఓటు హక్కును వినియోగించుకున్న భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ దంపతులు



గొర్లవీడులో ఓటేసిన రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి, కుటుంబ సభ్యులు



వెంకటాపూర్ : మల్లయ్యపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్



గణపురం : బుద్దారంలోఎమ్మెల్యే గండ్ర దంపతులు





భూపాలపల్లి రూరల్ : ఓటు హక్కు వినియోగించుకున్న భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎస్పీ కిరణ్‌ఖరే దంపతులు



ఏటూరునాగారం : బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు దంపతులు



ములుగు రూరల్ : సెల్ఫీ పాయింట్ వద్ద ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ





ములుగులో మంత్రి సీతక్క, కాటారం మండలం ధన్వాడలో ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి శ్రీధర్‌బాబు



వెంకటాపూర్ : లక్ష్మీదేవిపేట గ్రామస్తులతో మాట్లాడుతున్న ములుగు ఎస్పీ శబరీశ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME
★I, GOURI BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as GOURI BANOTHU to GOWRI BANOTH (New Name), W/o. MOTHILAL NAIK BANOTH, in all my Records.
NTW-00

CHANGE OF NAME
★I, MOTILAL BANOTHU (Old Name), R/o. H.No. 2-4-678, Gokul Nagar, Hanumakonda Dist., T.S., India., have Changed my name as MOTILAL BANOTHU to MOTHILAL NAIK BANOTH (New Name), S/o. BHOJYA NAIK BANOTH, in all my Records.
NTW-00

CHANGE OF NAME
★I, SREENIVAS REDDY LINGALA, R/O: H.No. 1-3-84/A, Geetha Nagar, Degree College Road, Jangaon, Warangal-Jangoan-506 167. Changed My Name as SRINIVAS REDDY LINGALA, S/o. Prabhakar Reddy Lingala.
NT-327625

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



ములుగులో ఓటు హక్కును వినియోగించుకున్న యువతులు



భూపాలపల్లిలో దివ్యాంగురాలిని తీసుకొస్తున్న సిబ్బంది



మహదేవపూర్ : పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



వెంకటాపూర్ : ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ప్రజలు

## అకాల వర్షంతో అపార నష్టం

- తడిసిన మిర్చి, ధాన్యం
- రాలిన మామిడి.. నేలవాలిన వరిపంట

మహదేవపూర్/కృష్ణకాలనీ/చిట్యాల/ములుగు రూరల్/వెంకటాపూర్/వాజేడు, మే 13 : జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఆదివారం రాత్రి ఈదుర గాలులతో కురిసిన భారీ వర్షానికి రైతులకు అపార నష్టం వాటిల్లింది. కొనుగులో కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి తడిసిపోయాయి. ధాన్యం తడవకుండా రైతులు చేసిన ప్రయత్నాలు ఫలించకపోడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు బొమ్మాపూర్, సూరారం, అంబట్‌పల్లి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం, కల్లాల్లో ఆరబోసిన మిర్చి తడవడంతో పాటు వరి పంట నేలకొరిగింది. భూపాలపల్లి పట్టణంలోని యాదవకాలనీలో ఈదురుగాలులకు చెట్లు కూలడంతో దుర్గం వెంకటేశ్వర్లు, కొంకటి నర్సయ్యకు చెందిన ఇండ్లు ధ్వంసమయ్యాయి. చిట్యాల మండల కేంద్రంలోనని వ్యవసాయ మార్కెట్, జడల్‌పేలో ఆరబోసిన ధాన్యం తడిసింది. 15 రోజుల నుంచి జడల్‌పేట కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోసినా అధికారులు పట్టించుకోలేదని భావుసింగ్‌పల్లికి చెంది కలువల సారయ్య ఆరోపించారు. కనీసం టార్పాలిన్లు ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఈదురుగాలులకు ధాన్యం రాశులు, బస్తాలపై కప్పిన కవర్లు కొట్టుకుపోయి వర్షానికి తడిసి ముద్దయ్యాయి. అలాగే ఎస్సీ కాలనీలో జరిగిన శుభకార్యానికి వచ్చిన హనుమకొండలోని దీన్‌దయాళ్‌నగర్‌కు చెందిన దేవేందర్‌నాయక్ కారుపై విద్యుత్ స్తంభం విరిగిపడింది. కారులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంకటాపూర్ మండలంలో కోతకువచ్చిన వరి పంట నేలమట్టం కాగా, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. అలాగే వాజేడు మండలంలోని మొరుమురు జీపీ పరిధి అరుణాచలపురంలో ఈదురుగాలులకు మామిడి తోటలోని కాయలు రాలిపోయాయి. దీంతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పిఠాపురం నుంచి వచ్చి తోటను కౌలుకు తీసుకున్న కూనిశెట్టి దుర్గారెడ్డి, ఊర్మిళ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. కేజీకి రూ. 100 పలికిన మామిడి పండ్లను రూ. 60 నుంచి రూ. 70కు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, అకాల వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



వెంకటాపూర్ : నేలవాలిన వరి పంట



చిట్యాల : జడల్‌పేట కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు



భూపాలపల్లి కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నికల సామగ్రిని స్వీకరిస్తున్న అధికారులు

## స్ట్రాంగ్ రూమ్‌కు చేరుకున్న ఈవీఎంలు

ములుగు, మే13 (నమస్తే తెలంగాణ)/కృష్ణకాలనీ : పోలింగ్ ముగియడంతో ఎన్నికల సిబ్బంది ఈవీఎంలు, సామగ్రితో సోమవారం రాత్రి ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోని తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ములుగులో 19, భూపాలపల్లిలో సీఈఆర్ క్లబ్, మినీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో 25 ప్రత్యేక కౌంటర్ల ద్వారా సెక్టార్ అధికారులు చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ సామగ్రిని తనిఖీ చేసి స్వీకరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు. కాగా, భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వర్తించిన ఎన్నికల సిబ్బందిని ప్రత్యేక బస్సుల్లో వారి వారి గమ్యస్థానాలకు తరలించారు.



ఈవీఎంలు అప్పగించేందుకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వేచిఉన్న పోలింగ్ అధికారులు

## యుద్ధ ప్రాతిపాదికన విద్యుత్ పునరుద్ధరణ

కృష్ణ కాలనీ, మే 13: యుద్ధ ప్రాతిపాదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేసినట్లు సర్కిల్ ఎస్ఈ మల్చూర్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్పీడీసీఎల్ పరిధిలోని భూపాలపల్లి డివిజన్ పరిధిలో నిన్న రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి చెట్లు విద్యుత్ లైన్ల పైపడి స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోయాయని, 23 ఇన్సులేటర్లు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. వేగంగా మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరా చేశామన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కార్పొరేట్ కార్యాలయం నుంచి లోడ్, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేశారన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులు తెలియజేయడానికి 1800 425 0028 టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా 1912కు ఫోన్ చేయాలని కోరారు.